ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.11.2024 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు ఒడిశాలో పర్యటిస్తారు.
2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు బీహార్ ల పర్యటించనున్నారు.
3. వక్ఫ్ సవరణ బిల్లు 2024 పై ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ జెపీసీ పదవీ కాలాన్ని 2025 బడ్జెట్ సమావేశాల వరకు పొడిగించాలన్న తీర్మానాన్ని లోక్ సభ ఆమోదించింది.
4. లక్నో వేదికగా జరుగుతున్న సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పివి సింధు, లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నారు.

-----------------------

## FUR. REV. PM-ODISHA

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు ఒడిశాలో పర్యటిస్తారు. భువనేశ్వర్‌లో జరిగే అఖిల భారత డైరెక్టర్ జనరల్స్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సదస్సుతో సహా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సు ఈరోజు లోక్‌సేవా భవన్‌లో ప్రారంభమవుతుంది. ఈ సదస్సుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్

దోవల్‌తో సహా పలువురు ప్రముఖులు హాజరవుతారు. జాతీయ భద్రతా సవాళ్లు పోలీసు బలగాల అభివృద్ధి చెందుతున్న బాధ్యతలపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు డైరెక్టర్ జనరల్‌లు, CRPF, RAW, NSG, ఇంటెలిజెన్స్ బ్యూరో, SPG చీఫ్‌లు కూడా ఈ సదస్సుకు హాజరవుతారు. అంతర్గత భద్రత, సైబర్ నేరాలు, మావోయిస్టుల బెదిరింపులు, కృత్రిమ మేధస్సు, డ్రోన్‌ల వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ద్వారా ఎదురయ్యే సవాళ్లపై ఈ సదస్సులో చర్చిస్తారు. తీవ్రవాద వ్యతిరేక వ్యూహాలు కూడా చర్చల్లో ప్రస్తావనకు వస్తాయి. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు డైరెక్టర్ జనరల్ లు, CRPF, RAW, NSG, ఇంటెలిజెన్స్ బ్యూరో, SPG చీఫ్‌లు ఈ సదస్సుకు హాజరయ్యేందుకు భువనేశ్వర్ కు చేరుకున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ మధ్యాహ్నం ఈ సదస్సును ప్రారంభిస్తారు. దేశంలోని అత్యున్నత పోలీసులతో వివిధ భద్రతా అంశాలపై ఆయన చర్చిస్తారు. దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు భవిష్యత్ కోసం బ్లూ ప్రింట్ కూడా సిద్ధం చేయనున్నారు. కాగా ఈ సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భువనేస్వర్ కు చేరుకుంటారు. రేపు, ఎల్లుండి సదస్సులో పాల్గొంటారు. ప్రధానమంత్రి భువనేస్వర్ కు చేరుకున్న అనంతరం బీడూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోన ఒక బహిరంగ సభలో పాల్గొంటారు. విమానాశ్రయం నుంచి రాజ్ భవన్ కు నిర్వహించే రోడ్ షో లో పాల్గొంటారు. కాగా ఈ పర్యటనలో మోదీ ఆ రాష్ట్ర బీజేపీ కార్యాలయాన్ని సందర్శిస్తారు. నూతనంగా ఎన్నికైన ఒడిశా శాసనసభ సభ్యులు చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత పని తీరును సమీక్షించేందుకు, పార్టీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ పార్టీ అధికారులతో సమావేశం

నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా అఖిల బారత డైరెక్టర్ జనరల్స్, ఇన్ స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీసు సదస్సు నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. భద్రతా ఏర్పాట్లలో భాగంగా భువనేశ్వర్ లోని ఐదు ప్రాంతాలలో నో ఫ్లై జోన్స్ గా ప్రకటించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బీఎస్ఎఫ్, సీఆర్ పీఎఫ్, సత్వర స్పందన బృందాలను అధికారులు మోహరించారు.

**NSD**

------------------------------

**BIHAR SITHAHRAMAN**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు బీహార్ ల పర్యటించనున్నారు. దర్భంగా, మధుబని జిల్లాల్లోని రెండు క్రిడిట్ ఔట్ రిచ్ కార్యక్రమాల్లో అమె పాల్గొంటారు. కాగా ఈ ఉదయం పాట్నాలోని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తారు. అనంతరం నిర్మలా సీతారామన్ దర్భంగా చేరుకుని, బ్యాంకులు చేపట్టిన వివిధ ప్రోత్సాహిక పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తారు. మధుబని జిల్లాలో మిథిలా హాట్ ను మంత్రి సందర్శించి, మిథిలాంచన్ కళలను, వంటకాలను ప్రత్యక్షంగా చూస్తారు. కాగా రేపు జాన్జ్ హర్బ్యార్ స్టేడియంలోని రెండవ క్రెడిట్ ఔట్ రిచ్ కార్యక్రమంలో పాల్గొంటారు. మిథిలా చిత్రకళా సంస్థన్ లో మధుబని కళాకారులు, పద్మా అవార్డుల గ్రహీతలతో సంభాషించనున్నారు.

**NSD**

-----------------------

**PAR-ADJOURNED**

పార్లమెంట్ ఉభయ సభల్లో ఈరోజు వరుసగా నాలుగో రోజు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఒక ప్రముఖ వ్యాపర సంస్థపై లంచం ఆరోపణలతో సహా వివిధ అంశాలపై ప్రతిప7లు చేసిన నినాదాలతో రాజ్యసభ రేపటికి వాయిదా పడగా లోక్ సభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభలో ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు, ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై ఆరోపణలు, ఇతర అంశాలపై లంచం ఆరోపణలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఇచ్చిన వాయిదా నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. లోక్‌సభలో ఈ ఉదయం సభ సమావేశం కాగానే కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ తదితర పార్టీల ఎంపీలు నినాదాలు చేయడం ప్రారంభించారు. గందరగోళం మధ్య, స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని నడిపేందుకు ప్రయత్నించి నిరసన తెలుపుతున్న సభ్యులను తమ స్థానాలకు తిరిగి వెళ్లాలని కోరారు. సభ సజావుగా జరగాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. విపక్షాలు సభను అడ్డుకోవడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. సభను నడపడానికి పూర్తిగా సహకరించాలని నిరసన తెలిపిన సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

--------------------

**SHEKHAWAT - TOURISM PROJECTS**

దేశ వ్యాప్తంగా ఉన్న కీలకమైన పర్యాటక కేంద్రాలను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు 3 వేల 300 కోట్ల రూపాయల విలువైన 40 ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రంలో రద్దీని తగ్గించడం, అధునాతన సాంకేతికతల ఉపయోగం, సుస్థిరమైన ప్రయత్నాలను పెంపొందించడంతో పాటు, మౌలిక సదుపాయాలు, సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తారు. భారత పర్యాటక రంగాన్ని మొత్తం ప్రపంచం గుర్తించే విధంగా ఒక దిగ్గజ పర్యాటక కేంద్రంగా రూపొందించడానికి ఈ ప్రాజెక్టులు దోహదపడుతాయని కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులతో స్థానిక, ఆర్థిక వ్యవస్థలు మెరుగుపడతాయని, స్థిరమైన పర్యాటకంతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు.

**NSD**

---------------------

**LOK SABHA - WAQF BILL**

వక్ఫ్ సవరణ బిల్లు 2024 పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ జెపీసీ పదవీ కాలాన్ని 2025 బడ్జెట్ సమావేశాల చివరి రోజు వరకు పొడిగించాలన్న తీర్మానాన్ని లోక్ సభ ఆమోదించింది. కాగా సభ వాయిస్ ఓటింగ్ తో ఈ తీర్మానాన్ని ఆమోదించింది. జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 13 మంది ప్రతిపక్ష సభ్యులతో సహా లోక్ సభలోని 21 మంది సభ్యులు, రాజ్యసభలోని 10 మంది సభ్యులు ఉన్నారు. కాగా రికార్డుల డిజిటైజేషన్, పారదర్శకత పెరుగుదల,

అక్రమంగా స్వాధీనం చేసుకున్న వక్ఫ్ ఆస్తులను తిరిగి పొందేందుకు చట్టపరమైన సంస్కరణలు, దేశవ్యాప్తంగా ఉన్న, వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, నియంత్రణపై సంస్కరణలను చేపట్టడం వక్ఫ్ సవరణ బిల్లు 2024 లక్ష్యంగా పెట్టుకుంది. అత్యంత సమగ్ర సంస్కరణలను చేపట్టేందుకు జేపీసీ ప్రభుత్వ అధికారులు, న్యాయ నిపుణులు, వక్ఫ్ బోర్డు సభ్యులు, వివధ రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల వర్గాల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది.

**NSD**

----------------------------

**DELHI-POLLUTION**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణ స్థితి దిశగా ఉంది. ఈ ఉదయం 6 గంటలకు వాయు నాణ్యత సూచీ 333గా నమోదైంది. కాగా నగరంలోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యత సూచీ 400 దాటనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది.

**NSD**

-------------------------------

**RAJENDRA PRASAD MEMORIAL LECTURE**

రాజ్యసభ డిప్యూటి చైర్మన్ హరివన్ష్, ఈ రోజు ఆకాశవాణి ప్రతిష్టాత్మక వార్షిక డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 2024 స్మారక ఉపన్యాసం చేస్తారు. "Vaishvik Kshtij Par Bharat Ki Badhti Bhumika" అనే అంశంపై ఆయన స్మారకోపన్యాసం చేస్తారు. కాగా ఆకాశవాణి ప్రాంగణంలోని రంగ్ భవన్ లో ఆ కార్యక్రమం జరగనుంది. ప్రతి ఏడాది

డిసెంబర్ 3న భారతదేశం మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజంద్ర ప్రసాద్ జయంతిని పురస్కరించుకుని ఈ స్మారక ఉపన్యాసాన్ని ప్రసారం చేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రసార భారతి చైర్మన్ నవనీత్ సెహగల్, సీఈఓ గౌరవ్ ద్వివేది ఇతర సీనియర్ అధికారులు హాజరవుతారు.

**NSD**

------------------------

**SYED MODI CHAMPIONSHIP**

లక్నో వేదికగా జరుగుతున్న సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఈరోజు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. నిన్న పివి సింధు, లక్ష్య సేన్ తమ ప్రత్యర్థులను ఓడించి క్వార్టర్స్‌కు చేరుకున్నారు. సింధు స్వదేశానికి చెందిన ఇరా శర్మ పై 21-10, 12-21, 21-15తో విజయం సాధించింది. లక్ష్య సేన్ ఇజ్రాయెల్‌కు చెందిన డేనియల్ డుబోవెంకోను 21-15, 21-13 తేడాతో ఓడించి మూడో రౌండ్‌లోకి దూసుకెళ్లాడు.

మరో మ్యాచ్‌లో ఉన్నతి హుడా - పోర్న్ పిచా చోయికేవాంగ్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. భారత టాప్ సీడ్ తనీషా క్రాస్టో, అశ్విని పొన్నప్ప కూడా చైనీస్ తైపీకి చెందిన తమ ప్రత్యర్థులను ఓడించారు. భారత్‌కు చెందిన మీరాబా ఐర్లాండ్‌కు చెందిన ఆరో సీడ్ నాట్ న్గుయెన్‌ను ఓడించగా, ఆయుష్ శెట్టి మలేషియాకు చెందిన జస్టిన్ హోహ్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు.

**NSD**

----------------------

**IMD - RAINFALL**

ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరిలో రేపటి వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ ఆంధ్రప్రదేశ్, యానం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఇదిలా ఉండగా కేరళ, మహి, దక్షిణ కర్ణాటక, అండమాన్ నికోబార్ దీవుల్లో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------

**SHUKLA :: MAHESH MP-I 29.11.2024**

**BIHAR SITHAHRAMAN**

Union Finance minister Nirmala Sitharaman is coming on a two day visit to Bihar today. She will participate in two credit outreach programs at Darbhanga and Madhubani districts. She will also hold a review meeting of Regional Rural Banks in Patna this morning after that she will proceed to Darbhanga where she will distribute sanction letters to several beneficiaries under various schemes patronaged by banks. She will visit Mithila Haat in Jhanjharpur in Madhubani and have a first-hand look of arts, craft and cuisines of Mithilanchal. On the 30th November she will attend the second credit outreach program at Jhanjharpur stadium. The union minister will also an interaction with Madhubani artist and Padma Awardees at Mithila Chitrakala Sansthan and Padma Awardees in Saurath.

**Dharmendra/Patna/Mail/0733**

**SHUKLA :: MAHESH MP-I 29.11.2024**

**FUR. REV. PM-ODISHA**

Prime Minister Narendra Modi will be on a three-day visit to Odisha beginning today to attend various programmes including the all-India Director Generals and Inspector Generals of Police conference at Bhubaneswar. The 3-day Conference is scheduled to begin from today at the Lok Seva Bhawan. The Conference will also be attended by key dignitaries, including Union Home Minister Amit Shah and National Security Advisor Ajit Doval among others. The conference will focus on national security challenges and the evolving responsibilities of police forces. The agenda of the Conference will include discussions on internal security, cybercrime, Maoist menace, and challenges posed by emerging technologies such as artificial intelligence and drones. Counter-terrorism strategies are also expected to feature in the discussions. More from our correspondent:

*Director Generals of Police of all the states and Union Territories and chiefs of CRPF, RAW, NSG, Intelligence Bureau and SPG have arrived at Bhubaneswar to take part in the all-India Director Generals and Inspector Generals of Police Conference beginning from today. Union Home Minister Amit Shah is scheduled to inaugurate the Conference this afternoon and discuss different security issues with the top cops of the country and prepare a blue-print for the future to keep the nation safe. Prime Minister Narendra Modi will reach Bhubaneswar this evening and is scheduled to attend the Conference tomorrow and the day after. Immediately after his arrival, the Prime Minister is scheduled to address a public meeting near the Biju Patnaik International Airport and then participate in a roadshow from the Airport to Raj Bhavan. Mr Modi will visit the BJP state office, where he will hold a two-hour-long meeting with party MPs, Ministers, MLAs and senior party officials to review the party's organizational performance and the work undertaken by newly elected legislators of Odisha. The meeting will also include detailed discussions on government initiatives and progress in the state. Meanwhile, extensive security measures have been implemented by the Odisha government in preparation for the all-India Director Generals and Inspector Generals of Police Conference. As part of the security arrangements, the Police has declared at least five locations in Bhubaneswar as no-fly zones. The authorities have deployed personnel from BSF, CRPF, Quick Reaction Teams as part of the security arrangements to avoid any untoward incident.<>*

Prakash Dash/Bhubaneswar/Mail/0730

**SHUKLA :: MAHESH MP-I 29.11.2024**

**LOK SABHA - WAQF BILL**

The Lok Sabha has passed a resolution extending the tenure of the

Joint Parliamentary Committee (JPC) on the Waqf (Amendment) Bill, 2024, until the last day of the Budget Session in 2025. JPC chairman and BJP MP Jagdambika Pal moved the motion in the House, which was approved by a voice vote yesterday.

The JPC comprises 21 members from the Lok Sabha and 10 from the Rajya Sabha, including 13 Opposition members.

The Waqf (Amendment) Bill, 2024, aims to bring significant reforms, including digitisation of records, stricter audits, increased transparency, and legal mechanisms to reclaim illegally occupied Waqf properties. The Bill is aimed at reforming the management and regulation of Waqf properties across the country.

The JPC is holding a series of meetings to gather input from government officials, legal experts, Waqf Board members, and community representatives from different states and Union Territories, aiming for the most comprehensive reform possible.

**VARIOUS SOURCE/0708**

**SHUKLA MP-I 29.11.2024**

**IMD - RAINFALL**

The India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall over parts of North Tamil Nadu and Puducherry till tomorrow. The IMD said that heavy to very heavy rainfall with extremely heavy falls at isolated places will likely be over South Andhra Pradesh, Yanam and Rayalaseema today. Meanwhile, heavy rainfall conditions will prevail over Kerala, Mahe and South Interior Karnataka today, as well as over Andaman and Nicobar Islands tomorrow. The weather agency has also predicted dense fog conditions to continue during late night and early morning hours in isolated pockets of Himachal Pradesh, Punjab, Haryana, Chandigarh, Bihar and Uttar Pradesh today and tomorrow. In Delhi-NCR, smog and shallow to moderate fog is likely to be expected in the morning and night hours today along with clear sky during the day.

Minimum temperatures will gradually rise by 2 to 4 degrees Celsius over west and central India, except Madhya Pradesh, during the next 4-5 days.

**<><>ADARSH/0651**

**SHUKLA MP-I 29.11.2024**

**DELHI-POLLUTION**

The air quality in the national capital, Delhi continues to remain in the **very poor** category, with an average Air Quality Index (AQI) of 333 as of 6 AM today. According to the Central Pollution Control Board, some areas of the city have breached the 400 AQI levels. The AQI at Delhi's Bawana station was recorded at 434, Mundka at 396, Anand Vihar at 393, Jahangirpuri at 383, Dilshad Garden at 335, IGI Airport at 321, Chandni Chowk at 273, JLN Stadium at 286, Aya Nagar at 279 and Sri Aurobindo Marg at 263.

The India Meteorological Department (IMD) has forecast that Delhi and the surrounding NCR are likely to experience smog and shallow fog during the night and morning hours over the next two days.

**<><>ADARSH/0642**

**SHUKLA MP-I 29.11.2024**

**SHEKHAWAT - TOURISM PROJECTS**

The Government has approved 40 projects worth around 3 thousand 300 crore rupees to develop iconic tourist centers across the nation to global standards. The projects will span through 23 states under the Special Assistance to States and Union Territories for Capital Investment (SASCI) scheme as a financial assistance provided to the State Governments in the form of 50-year interest free loan for capital investment projects. A host of measures will be undertaken under this, including decongesting popular sites, integrating advanced technologies, promoting sustainable practices, and encouraging public-private partnerships to enhance infrastructure and visitor experiences.

Union Culture and Tourism Minister Gajendra Singh Shekhawat said in a social media post that these projects will be a huge boost for India’s tourism sector, ensuring the whole world sees every nook and corner of the country, one iconic site at a time. He mentioned that these projects will foster local economies and create employment through sustainable tourism. The Minister hoped this will present a world-class experience for everyone who wishes to soak in India’s natural, cultural and historic grandeur.

**<><>ADARSH/0641**

**PR DP I**

**29.11.24**

**RAJENDRA PRASAD MEMORIAL LECTURE**

Deputy Chairman of Rajya Sabha, Harivansh, will deliver Akashvani's prestigious annual Dr. Rajendra Prasad Memorial Lecture 2024 today. The topic of the lecture is "Vaishvik Kshtij Par Bharat Ki Badhti Bhumika" .

The lecture will take place at Rang Bhawan in Akashvani's premises and is broadcast annually on December 3rd to mark the birth anniversary of India's first President, Dr. Rajendra Prasad.

The event will also be attended by Prasar Bharati Chairman Navneet Sehgal, CEO Gaurav Dwivedi, and other senior officials.

**<><>ADARSH/1114 HRS**

**PR: SAPNA DPP 29.11.2024**

**PAR-ADJOURNED**

Both the Houses of Parliament continued to witness disruption for the fourth consecutive day of the Winter Session today. The Rajya Sabha adjourned for the day while the Lok Sabha till 12 Noon following opposition's ruckus over various issues including alleged bribery charges against a prominent business group.

In the Rajya Sabha, when the House met this morning, Chairman Jagdeep Dhankhar rejected the adjournment notices moved by the members of opposition parties demanding discussion on alleged bribery charges against a prominent business group and other issues. Mr. Dhankhar said, Rule 267 is being weaponized as a mechanism for disruption of the proceedings of the House. Expressing anguish over the continued disruption, the Chairman said, the protesting members have set a very bad precedent and the House is not rising up to the expectations of the people. He said, people are ridiculing the actions of the members and termed it as not people centric. He said the members have become a

laughing stock and added that the loss of time and opportunity by not having Question Hour has given enormous setbacks to the people at large. Amid the din, the Chairman adjourned the House for the day. The House will meet on 2nd of next month.

In the Lok Sabha, when the House met this morning, MPs of Congress, DMK, Samajwadi Party and others started sloganeering. Amid the ruckus, Speaker Om Birla tried to run the Question Hour urging protesting members to go back to their seats. He said, people of the country want the House to run smoothly. He said, many people have expressed concern over the continued disruption made by the opposition parties in the House. He appealed to the protesting members to fully cooperate in running the House. As pandemonium continued, the Speaker adjourned the House till 12 Noon.

**<><><> Parliament Team/1146**